www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -120 మంగళవారం 29 జూలై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# రాష్ట్రపతిని కలుద్దాం

## 6న జంతర్ మంతర్ వద్ద ప్రజా ప్రతినిధుల ధర్నా

ఆగస్టు 5న పార్లమెంటులో వాయిదా తీర్మానాలు

ఏడో తేదీన 200 మంది నాయకులతో రాష్ట్రపతి వద్దకు

బీసీ రిజర్వేషన్ బిల్లులను వెంటనే ఆమోదించాలని వినతి

కార్యాచరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

బీజేపీ బీసీ ఎంపీలూ బిల్లుల ఆమోదానికి సహకరించండి

అసెంబ్లీలో మద్దతిచ్చి.. ఢిల్లీలో మోకాలడ్డుతున్న బీజేపీ

ఆమోదించినప్పుడు పరిమితి గురించి తెలియదా!?

మీడియాతో మంత్రులు పొన్నం, వాకిటి, కొండా సురేఖ

ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి తరలి రావాలని పిలుపు






హైదరాబాద్, **జులై28ప్రజావికిడి,** బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు కార్యాచరణను ఖరారు చేసింది. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో చేపట్టాల్సిన కార్యాచరణకు ఆమోదం తెలిపింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఆగస్టు ఐదో తేదీన పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంటు ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఆగస్టు 6న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే, ఆగస్టు ఏడో తేదీన ముఖ్యమంత్రితోపాటు మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించాలని నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకు ముఖ్యమంత్రి సహా లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత, రాజ్యసభ పక్షనేత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరతారు. మిగతాది 2లో...

# ఆపరేషన్ సిందూర్

# భారత్ సత్తాకు నిదర్శనం

మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది

ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి

పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం

మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం

లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,**జులై28ప్రజావికిడి,**ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. మిగతాది 2లో...



# ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదు

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందన్న కేంద్రం

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్న

లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర జల్ శక్తి శాఖ

పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు తెలియజేసింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్ శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. మిగతాది 2లో...


# 'ఆపరేషన్ మహదేవ్'..

## ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం

ధృవీకరించిన ఆలిండియా రేడియో వెబ్‌సైట్

నెల రోజుల నుంచి ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల గాలింపు

పకడ్బందీ ప్రణాళికతో ముగ్గురిని మట్టుబెట్టిన భద్రతా బలగాలు





శ్రీనగర్,**జులై28ప్రజావికిడి,**జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. మిగతాది 2లో...




# కొనసాగుతున్న 'సృష్టి' దర్యాప్తు

కూకట్‌పల్లి, కొండాపూర్ బ్రాంచీల నుంచి ఫైల్స్ స్వాధీనం

ఐవీఎఫ్, సరోగసీ ద్వారా సంతానం పొందిన వారి వివరాలు సేకరణ

అందుబాటులోకి రాని దంపతులు

సుమోటోగా స్వీకరించి విచారణకు హెచ్ఆర్సీ ఆదేశం

# గిన్నిస్ బుక్ లో ఎక్కిన 'మెగా పీటీఎం'...

టీచర్లకు అంకితం ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్

విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో కలిపి మొత్తం 1.5 కోట్ల మంది హాజరు


గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్



## తెలంగాణకు కొత్తగా

# నలుగురు జడ్జిలు

హైదరాబాద్, **జులై28ప్రజావికిడి,** తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు- మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

# రూ.2 లక్షల రుణం

డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణ సదుపాయం

ఇప్పటికే కొన్ని జిల్లాల్లో మంజూరైన రుణాలు

నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్ల మంజూరు



# కొనసాగుతున్న 'సృష్టి' దర్యాప్తు

హైదరాబాద్,**జులై28ప్రజావికిడి,**
సికింద్రాబాద్‌లోని 'సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్' కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఆస్పత్రి నుంచి భారీ సంఖ్యలో ఫైల్స్ సేకరించారు. గతంలో ఐవీఎఫ్‌తోపాటు సరోగసీ పద్ధతిలో సంతానం పొందిన దంపతుల వివరాలు కూడా సేకరించారు. అయితే కొంత మంది స్పందించకపోవడం, ఫోన్ ఎత్తకపోవడం, ఫోన్ కట్ చేయడం, స్విచ్ఛాఫ్ చేయడం వంటి సమస్యలు వారి నుంచి ఎదురైనట్టు పోలీసులు తెలిపారు. నాలుగు రోజులుగా 'సృష్టి' అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో భయంతో దంపతులు ఫోన్ కాల్స్‌కు అందుబాటులోకి రాలేదని తెలిసింది. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కి సంబంధించి రంగారెడ్డి జిల్లా కొండాపూర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలో కూడా బ్రాంచీలు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు అక్కడ కూడా వివరాలు సేకరిస్తున్నారు.

**'గాంధీ' పాత్రపై ఆరా..!**

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వైద్యులు కొందరు ప్రయివేటు ఆస్పత్రులు, మెడికల్ షాపులతో కుమ్మక్కవుతున్నట్టు ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు ఉచితంగా అందించాల్సిన దాదాపు రూ.2లక్షల విలువైన మందులను 2023లో వారాసిగూడలోని ఓ ప్రయివేటు మెడికల్ షాపులో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంత పెద్ద మొత్తంలో సర్కార్ మందులు లభ్యం కావడం.. దగ్గరలో ఉన్న గాంధీ ఆస్పత్రి నుంచే సరఫరా అయినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ మెడికల్ షాపునకు ఆ మందులను ఎవరు సరఫరా చేశారనే విషయాలపై అప్పట్లో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దర్యాప్తు చేపట్టినా.. వివరాలను బయటికి వెల్లడించకుండా గోప్యంగా ఉంచారు. ఇప్పుడు సరోగసీ వ్యవహారంలో మరోసారి గాంధీ ఆస్పత్రికి చెందిన డాక్టర్ ఉండటంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కేసులో అరెస్టు చేసిన 8 మంది నిందితుల్లో గాంధీ ఆస్పత్రిలో పని చేస్తున్న అనస్తీషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ నర్సుల సదానందం కూడా ఉన్నారు. డాక్టర్ నమ్రతతో కలిసి ఆయన కూడా ఈ వ్యవహారంలో పాలు పంచుకున్నట్టు తేలడంతో సదానందంను 14 రోజులు రిమాండ్‌కు పంపారు. ఆయన పాత్రపై పోలీసులు విచారణ చేపట్టారు. ప్రభుత్వ అధికారి అయ్యి ఉండి, ప్రయివేటు ఆస్పత్రికి సహాయ సహకారాలు అందించడం వెనుక ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు సోమవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

**హెచ్ఆర్సీ ఆగ్రహం.. విచారణకు ఆదేశం**

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో చేపట్టిన అక్రమ సరోగసీ, శిశువుల విక్రయం పట్ల రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వివాహమై ఏండ్లు గడుస్తున్నా పిల్లలు పుట్టని దంపతులను ఈ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ నమ్రత మోసం చేయడాన్ని హెచ్ఆర్సీ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు నవతెలంగాణతోపాటు ఇతర మీడియాలో ప్రచురితమైన కథనాలకు హెచ్ఆర్సీ చైర్మెన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ స్పందించి కేసును సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించారు. ఆగస్టు 28వ తేదీలోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో చట్టవిరుద్ధమైన, అనైతికమైన పద్ధతులను సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత ఎంచుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి

## : ఎమ్మెల్యే హరీశ్‌రావు

మెదక్ **జులై28ప్రజావికిడి,**
సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందడానికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని, మృతుల కుటుంబాలకు వెంటనే కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సిగాచి బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.

దారుణమైన ప్రమాదం జరిగి అనేక మంది మరణించగా, ఇంకొందరు తీవ్రంగా గాయాలపాలైన ఘటన జరిగిన తర్వాత కంపెనీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాగలేదన్నారు. కంపెనీ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని కంపెనీ యాజమాన్యం నుంచి 15 రోజుల్లో అందేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చి నెల



రోజులైనా ఎందుకు డబ్బులు ఇప్పించలేదని ప్రశ్నించారు. తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు రూ.50 లక్షలు, తక్కువ గాయాలైన వారికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు సంగారెడ్డికి వచ్చి వెళ్లాలంటే రూ.20 వేల ఖర్చు అవుతున్నందున చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చనిపోయిన వారి పేర్లు, ఎవరెవరికి ఎంత సాయం చేశారో.. గాయపడిన వారికి ఎంత ఇచ్చారనే వివరాల్ని ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతుందని ప్రశ్నించారు. యాజమాన్యం పూర్తి నిర్లక్షంగా వ్యవహరించిందని ఫిర్యాదు చేసినా ఎందుకని యాజమాన్యాన్ని రేవంత్‌రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. కంపెనీతో ఉన్న లాలూచీ ఏమిటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మృతదేహాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారన్నారు. వారికి వెంటనే డెత్ సర్టిఫికెట్స్ ఇచ్చి ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. 54 మంది కార్మికులు చనిపోతే ఎందుకు యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగి 150 రోజులైనా శవాలు దొరకలేదని, సిగాచిలోనూ 8 మంది శవాలు ఇంత వరకు లభించలేదని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైలుకు పంపే ప్రభుత్వం.. ఎంతో మంది కార్మికుల్ని బలితీసుకున్న సిగాచి యాజమాన్యాన్ని ఎందకు అరెస్టు చేసి జైలుకు పంపట్లేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

**(మొదటి పేజి తరువాయి)**

ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్యం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు



ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించలేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# గిన్నిస్ బుక్ లో ఎక్కిన 'మెగా పీటీఎం'...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ (%SMC%) సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం 15.2 మిలియన్ల (1.5 కోట్లు) మంది ఈ అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగులో భాగమయ్యారు.జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మెగా పీటీఎంని విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మిళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు.

(మొదటి పేజి తరువాయి)

# కలిసి నిర్మిద్దాం రండి

అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు.

# 'ఆపరేషన్ మహదేవ్'..

ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

# రాష్ట్రపతినికలుద్దాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. నాలుగున్నర గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చర్చించారు.అనంతరం మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరిలతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. "రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుటుంబాలవారీగా సర్వే చేశాం. సర్వే నివేదికను సబ్ కమిటీ ద్వారా పరిశీలింపజేశాం. ఏడాదిలోపులోనే క్యాబినెట్ కూడా దానిని ఆమోదించింది. ఆ తర్వాత మార్చిలో.. స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను అన్ని పార్టీల సహకారంతో శాసనసభలో ఆమోదించాం. వాటిని మార్చి 22న గవర్నర్ ఆమోదం కోసం పంపాం. మార్చి 30న గవర్నర్ వాటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అదే సమయంలో, పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తూ ఈనెల 10న ఆర్డినెన్స్‌ను తయారు చేసి, 14న గవర్నర్‌కు పంపించాం. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపినందున.. ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదించాల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశాం. దీనిని కూడా ఆయన రాష్ట్రపతికి పంపించినట్లు మాకు సమాచారముంది. తప్పకుండా సానుకూల నిర్ణయం వస్తుందని వేచి చూస్తున్నాం" అని పొన్నం ప్రభాకర్ వివరించారు. అందుకే మూడు రోజులపాటు ఢిల్లీలో ఉండి, రాష్ట్రపతిని కలవాలని క్యాబినెట్‌లో నిర్ణయించామని తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, పార్టీకి చెందిన 100 మంది ఎంపీలం రాష్ట్రపతిని కలవాలనుకుంటున్నామని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులందరం ఢిల్లీకి వెళుతున్నామని, బీసీ మేధావులు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. 42% రిజర్వేషన్లు ఆశించే ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.2 లక్షల రుణం

**జులై28ప్రజావికిడి,**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం' లబ్ధిదారులకు మరో శుభవార్త.. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఈ రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో లబ్ధిదారులకు రుణం మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ప్రభుత్వం తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4,16,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. లబ్ధిదారులకు అందించాల్సిన రూ.5 లక్షలను విడతల వారీగా విడుదల చేస్తోంది. పునాది వరకు నిర్మిస్తేనే తొలి విడత సాయంగా రూ.లక్ష జమ చేస్తోంది. అయితే, ఈ పథకానికి ఎంపికైనప్పటికీ పునాది నిర్మించుకునేందుకు ఆర్థిక వెసులుబాటు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అలాంటి కుటుంబాలకు చెందిన మహిళలు స్వయం సహాయక గ్రూపుల్లో సభ్యులుగా ఉంటే రుణం అందజేస్తోంది.

# ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదు

సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర జల సంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసినట్లు పార్లమెంటుకు తెలిపింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
మంగళవారం 29 జూలై 2025

# శ్రీనన్న వసుళ్ల దందాపై ప్రజావాణిలో ఫిర్యాదు..

**జూబ్లీహిల్స్ సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇంజ శ్రీనివాస్ అక్రమ నిర్మాణాల మాటున అక్రమ వసూళ్ల దందా పైన సోమవారం నాడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం..(టిజెఎస్ఎస్)..**






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జూబ్లీహిల్స్ సర్కిల్ -18 లో అక్రమ నిర్మాణాల మాటున జరుగుతున్న అక్రమ వసూళ్ల దందా పైన ఇప్పటికే అన్ని ఆధారాలతో సహా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్,స్టేట్ విజిలెన్స్ డైరెక్టర్, ఎమ్.ఏ.యు.డి ప్రభుత్వ కార్యదర్శి ఇల్లంబర్తి,జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి.కర్ణన్,జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, అడిషనల్ సి సి పి వెంకన్న,జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి,ఖైరతాబాద్ జోనల్ సిటీ ప్లానర్ సాంబయ్య, ఖైరతాబాద్ జూబ్లీహిల్స్ ఉప కమిషనర్ సమ్మయ్య జిహెచ్ఎంసి లోని ఉన్నత అధికారులకి టీ జే ఎస్ ఎస్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడమే కాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ,అక్రమ నిర్మాణాల దారుల రక్తాన్ని జలగలగా పిలుస్తూ అక్రమ వసూళ్ల దందాకు పాల్పడుతూ జూబ్లీహిల్స్ సర్కిల్ -18ని అక్రమ నిర్మాణాలను పుట్టగొడుగుల్లాగా పెంచి పోషిస్తూ జిహెచ్ఎంసి నిబంధనలు తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణదారులకు ప్రధాన సలహాదారుడుగా మారిన అవినీతి అధికారి జూబ్లీహిల్స్ సర్కిల్ -18 అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) ఇంజ శ్రీనివాస్ పైన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ప్రజావాణి లో సోమవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.అవినీతి అధికారుల పై యుద్ధం అంటున్న తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం మొదటగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాకాలో అక్రమ నిర్మాణాలు ఏంటి, అని ఫిర్యాదుల వెల్లువ వెదజల్లుతూ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఇంజ శ్రీనివాస్ చేస్తున్న అన్ని అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు త్వరితగతిన స్పందించి విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించి స్పెషల్ ఎంక్వైరీ ఆఫీసర్ ని నియమించి జూబ్లీహిల్స్ సర్కిల్ -18 లో జరుగుతున్న అన్ని అవినీతి అక్రమాలను బట్ట బయలు చేయవల సిందిగా మరోసారి విజ్ఞప్తి చేసుకుంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. జూబ్లీహిల్స్ లోనే ఇలా ఉంటే నగరంలో 30 సర్కిలలో పరిస్థితి ఇంకా ఎంత ఘోరంగా ఉంటుందో ఆలోచించాలి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ చొరవ చూపించి ఈ అవినీతి అధికారిపై విజిలెన్స్ ఎంక్వైరీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,టౌన్ ప్లానింగ్ చీఫ్ సిటీ ప్లానర్ కె శ్రీనివాస్ స్పెషల్ ఎంక్వయిరీ ఆఫీసర్ ని నియమించి జూబ్లీహిల్స్ సర్కిల్ లో జరుగుతున్న అన్ని అవినీతి అక్రమాలపై నిజా నిజాలను వెలికి తీసే విధంగా ఓ నిజాయితీగల ఆఫీసు ని ఆఫీసర్ ని నియమించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, విలేఖరులు కోరుకుంటున్నారు.

## స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ మ్యాగజైన్ ల సమస్యలు పరిష్కరించాలి..

**ప్రజా పాలనలో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత..**



**ప్రజావినికిడి(హైదరాబాద్):**స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ మ్యాగజైన్స్ సమస్యలు పరిష్కారించాలని జేఏసీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో భాగంగా సోమవారం దేవర కద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు సానుకూలంగా స్పందించినా ఎమ్మెల్యే ఎంప్యానల్ మెంట్, పెండింగ్ బిల్లులు,రేట్ కార్డ్ గురించి ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి,కమీషనర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు దినపత్రికల,మ్యాగజైన్ ల ఎంప్యానల్ మెంట్ జరుగలేదని,ప్రకటనల (అడ్వర్టైజ్మెంట్),బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజీమ్,రమావత్ ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీల నుండి బీజేపీ పార్టీలో చేరిక..

**కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**ప్రజావినికిడి,(వరంగల్):**వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో చెన్నారావుపేట మండలం గొల్లభామ తండా సూర్యాపేట తండాలకి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ధారావత్ బాలు కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ జాటోత్ మోహన్ తో 35 మంది కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ యాదవ్,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు,మురహరి విజయ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శిఎర్ర రాజు,దమరుప్పుల శ్రీను,వీరమళ్ళ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో రుచిత మృతి

**కొత్తూరు మండలం వెంజర్ల గ్రామంలో తీవ్ర విషాదం**

**రోహిత్ పైఅనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు పెంజర్ల గ్రామస్తులు**

**హత్య కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలియజేసిన కొత్తూరు పోలీసులు**






**ప్రజావినికిడి,(కొత్తూరు):**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన రాఘవేందర్ (42)కు ఇద్దరు సంతానం కూతురు రుచిత కుమారుడు రోహిత్ అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం రాఘవేందర్ ఒక్కగానొక్క కూతురు రుచిత తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మంచం పై చనిపోయి ఉన్నట్టు గమనించిన ఇరుగుపొరుగు వారు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చూసేసరికి రుచిత మిగతజీగా మంచం పై పడిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం అందించారు.అయితే తమ కుమారుడు రోహిత్ ఈ దారుణానికి పాటుపడినట్లు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న కొత్తూరు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా రోహిత్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. కేసు దర్యాప్తులో భాగంగా రోహిత్ ను వెతికి పట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్టు పోలీసులు మీడియాకు సమాచారం అందించారు. దర్యాప్తులో భాగంగా పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు కొత్తూరు ఎస్సై తెలియజేశారు.

## డెలివరీ బాయ్ దాడి కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డులో ఈ నెల 7వ తేదీన సాయంత్రం ఎం.శ్రీకాంత్ అనే డెలివరీ బాయ్ తన డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వాళ్ళు బైక్ పై కట్స్ కొడుతుండగా ఎందుకు కట్స్ కొడుతున్నారు అని ప్రశ్నించి..బైక్ హారన్ కొట్టినందుకు శ్రీకాంత్ అనే వ్యక్తి పై ముగ్గురు యువకులు తీవ్రంగా దాడి చేసి గాయపర్చిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు నిందితులను రిమాండ్ చేశారు.జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం..జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలానికి చెందిన అనిమల దీపక్,శ్రీనివాస్ నగర్ కు చెందిన కడం వసంత్,గుట్ట ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈ. అర్జున్ గౌడ్ అనే ముగ్గురి నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు.

## పించన్ లేదు -ఆశలు మిగిలాయి

# వృద్ధుల బతుకులు అస్తవ్యస్తం..

**మూడు నెలలుగా బందయిన పింఛన్ వృద్ధుల ఆవేదన తారాస్థాయికి..**

**ఇది ప్రజల ప్రభుత్వం కాదు..ఇది హామీల హద్దులకే పరిమితమైన ప్రభుత్వం..**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చౌదర్ గూడా రాజు ఆగ్రహం.**



**ప్రజావినికిడి,(చౌదరిగుడ):**రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపడుతూ భారతీయ జనతా పార్టీ జిల్లేడు చౌదర్ గూడ మండల అధ్యక్షుడు రాజు మండిపడ్డారు. ఇప్పటికే మూడు నెలలుగా పింఛన్లు ఇవ్వకుండా ప్రభుత్వం వృద్ధులను తీవ్రంగా వేధిస్తోందని, ప్రతీరోజూ గ్రామ సచివాలయాల చుట్టూ తిరుగుతున్నా ఒక్క రూపాయి కూడా అందడం లేదని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.ఒక్క పింఛన్ ఇవ్వలేని ప్రభుత్వం..ఇప్పుడు మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామంటోంది.ఇది ఎంత వాస్తవానికి దూరమో ప్రజలందరికీ స్పష్టంగా తెలుస్తోంది. వృద్ధులకు కనీసం జీవనాధారమైన పింఛన్ సకాలంలో ఇవ్వలేని అధికార పక్షం,ఎన్నికల హామీలతో ప్రజలను మోసం చేస్తోంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము ఈ విషయాన్ని పార్టీ పథకంగా తీసుకుని గ్రామాల్లో ప్రచారం చేసి,ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల ముందుకు తీసుకెళతామని పేర్కొన్నారు.మూడు నెలలుగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు ప్రభుత్వ తీరుతో తీవ్ర మనోవేదన చెందుతున్నారు.ఈ మౌనపాలనతో ఇక చాలంటూ ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు.అని రాజు స్పష్టం చేశారు.మండలంలోని అనేక గ్రామాల్లో పెద్ద సంఖ్యలో వృద్ధులు పింఛన్ పొందక అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని వృద్ధులకు నిలిపిన పింఛన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పనిచేసే ప్రభుత్వంపై ఆరోపణలు సిగ్గుచేటు

**,పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి**



**ప్రజావినికిడి,(పరిగి):**లాల్ పడ్ నుండి కంకల్ మీదుగా చిట్టెంపల్లి వరకు ఇప్పటికే డబల్ రోడ్డు పనులు ప్రారంభమై లాల్ పాడ్ నుండి ప్రారంభమై తుర్కఎంకేపల్లి వరకు బిటి రోడ్డు కూడా పూర్తి కావస్తుంది.త్వరలో కంకల్ నుండి అంగడి చిట్టెంపల్లి వరకు కూడా రోడ్డు పూర్తి చేయడం జరుగుతుందని పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిపక్షాలకు పని లేకపోవడం వలన పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పై పదేపదే నిరాదరణ ఆరోపణలు చేయడం తగదు అని ఇలాంటి పనికిమాలిన పనులు మానుకోవాలని హెచ్చరించారు. గతంలో పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏ ఒక్కరోజు కూడా ఆ రోడ్డును పట్టించుకున్న దాఖలాలు లేవని ఎమ్మెల్యే టిఆర్ఆర్ గెలిచిన 18 నెలలలోనే లాల్ పాడ్ నుండి తురక ఎంకేపల్లి వరకు రోడ్డు పూర్తి చేయించిన ఘనత ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు.కంకల్ నుండి చిట్టెంపల్లి వరకు కూడా రోడ్డు మంజూరు అయ్యి ఉందని త్వరలో దాని పనులు కూడా ప్రారంభమై పూర్తి చేస్తామని తెలిపారు కావున ఇంకోసారి నిరాధారమైన ఆరోపణలు చేసే ముందు ఒకసారి ఆలోచించాలని మరొకసారి ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్,డిసిసి ఉపాధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,డిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కండ్లపల్లి శ్రీనివాస్, అజీమ్ పటెల్,నాయకులు ప్రభాకర్,జైపాల్ రెడ్డి,రవి, వెంకటేష్,శ్రీకాంత్,మల్లేష్,అన్వర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు పోతున్నా పరిష్కారం ఎందుకు లేదు..?

**ముఖ్య కూడలి అంటే అందరికీ అవసరంగా ఉండాలి కానీ....ప్రాణాలు తీయడానికి కాదు**

**ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి సరైన చర్యలు తీసుకోవాలి**

**రోడ్డు వెడల్పునకు వ్యాపారస్తులు కూడా సహకరించాలి**

**ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి%% ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆవేదన... పట్టణ నాయకుడు రఘునాథ్ యాదవ్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఒక గ్రామానికి కానీ ఒక పట్టణానికి కానీ ముఖ్య కూడలి అంటే అందరికీ పనికి వచ్చే విధంగా,అందరి అవసరాలు తీరేటట్లు ఉండాలి కానీ ఒక యమకూపంగా మారి నిరంతరం ప్రజల ప్రాణాలు హరించేటట్లుగా,ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు అయ్యే విధంగా, ఎన్నో కుటుంబాలు తమ ఇంటి పెద్ద దిక్కును కోల్పోయే విధంగా ఉండకూడదని పట్టణ యువ నాయకుడు రఘునాథ్ యాదవ్ మొన్న జరిగిన ప్రమాద సంఘటనలో తండ్రి, కూతురు దుర్మరణం పాలవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషాద సంఘటన స్థానికంగా తీవ్ర ఉద్వేగానికి దారి తీసిందని అన్నారు.

**ఈ అకాల మరణాలకు కారణభూతులు ఎవరు?**

తరచూ ముఖ్య కూడలి(చౌరాస్తా) ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, పట్టణ ముఖ్య కూడలి విషయంలో ప్రతిసారి నిర్లక్ష్యమే కొనసాగుతోంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు స్థానిక ప్రజలు స్పందించడం, దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఒక కంటి తుడుపు చర్యగా మారిందే తప్పితే పూర్తి నివారణ దిశగా సంబంధిత అధికారులు ఎవరూ ముందుకు రాకపోవడం చాలా శోచనీయం.ఒకవైపు షాద్ నగర్ పట్టణంలో అనేక ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారి సంఖ్య ఎంతో విపరీతంగా పెరిగినప్పటికీ, జనాభాకు తగ్గట్టుగా రోడ్ల వెడల్పు కార్యక్రమం కానీ,ట్రాఫిక్ నియంత్రణ సరిగ్గా లేకపోవడం,ప్రజల కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం, పాదచారులకు సురక్షిత మార్గాలు లేకపోవడంతో ఈ ప్రాంతం 'ప్రాణాంతకం'గా మారింది.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి

ప్రజల ప్రాణాలకు విలువ ఉందా లేక అభివృద్ధి పేరుతో వేడుకలకే పరిమితమా ప్రజాప్రతినిధుల పని.అఖిలపక్ష నాయకులు,సామాన్య ప్రజలు తరచూ ఈ సమస్యపై స్పందిస్తూ ఉన్నప్పటికీ,దీన్ని పట్టించుకునే పాలకవర్గం లేదన్న భావన ప్రజల్లో కలుగుతోంది.

బీఆర్ఎస్ నేత నడికూడా రఘునాథ్ యాదవ్ స్పందిస్తూ ప్రజాప్రతినిధులు స్పందించాలి.పట్టణ అభివృద్ధి అంటే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం కాదా ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవడమే నిజమైన అభివృద్ధి అంటూ ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, ముఖ్య కూడలిలోని వ్యాపారస్తులు,ప్రతి ఒక్కరు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుని రోడ్డు వెడల్పునకు సహకరించి, ప్రమాదాలను నివారించి,పచ్చని కుటుంబాలు బుగ్గిపాలు కాకుండా కాపాడాలని,ప్రతి ఒక్కరివి ప్రాణాలే కాబట్టి, ఇలా కొన్ని ప్రాణాలు అర్ధాంతరంగా ముగిసిపోకుండా అందరూ తమ వంతు కృషి చేయాలని, ట్రాఫిక్ అధికారులు కూడా ఖచ్చితమైన మరియు కఠినమైన చర్యలు తీసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించే వాహనదారులపై,వాహనముల స్పీడ్ నియంత్రణ జరిగే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను నియంత్రించి కాపాడాలి..

**దుండిగల్ మండల కేంద్రంగా ప్రభుత్వం భూములలో పలుచోట్ల అక్రమ నిర్మాణాలు.**

**సర్వేనెంబర్ 120 /1'120/23 లలో అక్రమ వెంచర్ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కోర్టు పేరుతో కాలయాపన.దృష్టి సారించాలి.**








**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
దుండిగల్ మండల్ దొమ్మర పోచంపల్లి సర్వేనెంబర్ 120 లో కోట్ల విలువ చేసే ప్రభుత్వం భూములు కబ్జాలకు గురవుతున్నాయి.భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఎక్కడ ఉన్న వాటిని కబ్జా చేయడం లక్షల్లో విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 లో ఇప్పటివరకు పలు బస్తీలలో ప్రభుత్వ భూమి చాలా కబ్జాకు గురైందని.. ప్రభుత్వ స్థలాల లో నిర్మించిన అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందిన తూతూ మంత్రంగా వాటిని కూల్చివేయడం.. సెలవు దినాలలో కూల్చిన చోట తిరిగి నిర్మాణాలు చేపట్టడం అక్కడ కబ్జాదారులకు శరా మామూలే.రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను తెర పైకి తెచ్చిన ఆగని కబ్జాలు...అలాంటి రూల్స్ ఏవీ మాకేం వర్తించవు అన్నట్టుగా ప్రభుత్వ స్థలాలు ఖాళీగా కనిపిస్తే కబ్జాలకు తెరలేపుతూ రెవెన్యూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. సర్వేనెంబర్ 120 సాయి పూజ కాలనీ లో హనుమాన్ టెంపుల్ వెనకాల సుమారూ 100 గజాల లో రెండు రూములు,బిస్మెంట్ నీర్మాణం చేపట్టారు.హైడ్రా అంటే ఏమాత్రం భయం లేకుండా పట్టపగలే నిర్మాణాలు చేపడుతున్న కూడా రెవెన్యూ అధికారులు మౌనం వహిస్తున్నారు. ప్రభుత్వ భూములు కాపాడవలసిన అధికారులు బస్తీలలో అక్రమ నిర్మాణాలు కొనసాగుచున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న దుండిగల్ మండల అధికారులు.కొందరైతే స్థానికంగా కొంతమంది గత ప్రభుత్వం లో ఇచ్చిన ధ్రువీకరణ పట్టా పత్రాలను చూపిస్తూ 58,59జీవో పేరుతో అధికారుల, సిబ్బందిని మభ్య పెట్టుచు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అదే అదునుగా చూసుకుని కొందరు వేరొకరి పట్టా పత్రాలను తారుమారు చేస్తూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా పై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాల పై విచారించి అక్రమ నిర్మాణాలను నియంత్రించి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): జూలై 28,** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గతం నాటి స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంలా కనిపించింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి,ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ,జంగా చారి, కిషన్,లవలక్ష్మి, జయశ్రీ,గణేష్,చారి, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట మండల కేంద్రంలో రూ.25లక్షల వ్యయంతో విద్యుత్ సంబంధించిన మరమ్మతులు ప్రారంభం

**నిధులు మంజూరు చేయించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు**



**ప్రజావినికిడి,(కేశంపేట):** మండల కేంద్రంలో గత 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో తరచూ అంతరాయం ఏర్పడుతోందని కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో,వారు వెంటనే స్పందించి గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి,నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పాడుబడిన విద్యుత్ వైర్లను మార్చేందుకు,అదేవిధంగా గ్రామం విస్తరించడంతో అక్కడి వరకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు.ఎన్నో ఏళ్ల సమస్యను తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.విద్యుత్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలపార్టీ అధ్యక్షులు గూడ వీరేశం,కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,స్థానిక ఎమ్మార్వో,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు,విద్యుత్ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ం

## అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ల పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



**ప్రజావినికిడి,(కొత్తూరు):** మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు బ్యాగరి యాదయ్య ఇంటి నుండి పెంజర్ల రోడ్డు వరకు రెండు అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ల పనులను కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ సోమవారం నాడు శంకుస్థాపన చేశారు.ఇట్టి పైపు లైన్లకు సుమారు 12లక్షల రూపాయలు మునిసిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్లు పి సోమ్లా నాయక్,పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్,మాదారం నర్సింహా గౌడ్,జె అనిత శ్రీనివాస్ గౌడ్,కె జయమ్మ జనార్ధన్,బ్యాగరి ప్రసన్నలత యాదయ్య,కోస్గి శ్రీనివాస్,సి చంద్రకళ రాజేందర్ గౌడ్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్,మాదారం కృష్ణ,జంగగళ్ల కృష్ణయ్య,కర్రోళ్ల లక్ష్మయ్య,రాఘవేందర్,జె యాదయ్య,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు .

## లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ,జాలిం పవన్,యండి బషీరుద్దీన్,నక్క సురేష్ బాబు,కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి,టేకులపల్లి అశోక్ గౌడ్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు.వారికి సోమవారం తన నివాసం వద్ద 5 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి



**ప్రజావినికిడి(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో మైనారిటీ సోదరులకు నూతన పీర్ల మస్జీద్ దాత వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి అదేవిధంగా ఈద్గా భూమి పూజ కార్యక్రమం సందర్భంగా మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, కాసాని వీరేష్,కాసాని సుధాకర్,మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి,కొలన్ బాల్ రెడ్డి,మండల్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ కలీల్ ఖాన్,ఎన్ఎం సి మైనారిటీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్,సయ్యద్ ఫారూఖ్,సయ్యద్ షకీల్,సయ్యద్ సలీమ్,సయ్యద్ అక్బర్,మొహమ్మద్ . ఖాజా,మొహమ్మద్ చాంద్ పాషా పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఫ్రైవేట్ ఆసుపత్రులను నిత్యం తనిఖీలు చెయ్యాలి...

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఫ్రైవేట్ ఆసుపత్రులు ప్రజలను మోసం చేస్తున్నాయని ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం,లాలూచి పడటం వల్ల నేడు హైదరాబాద్ సృష్టి ఫర్టిలైటీ సెంటర్లో మోసం జరిగిందని ఇప్పటికైన ఇలాంటి సంఘటన్లు పునరావృతం కాకుండా అధికారులు నిత్యం తనిఖీ చేయాలని సిపిఐ కార్యదర్శి పేర్కొన్నారు.ఈ సందర్భంగా షాపూర్ నగర్ సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు ఐవిఎఫ్ టెస్ట్ ట్యూబ్ పేరుతో పిల్లలు పుట్టిస్తామని అమాయక దంపతులు మోసం చేసి వేరే వారి డీఎన్ఏ తో సరోగసి ద్వారా పిల్లలను పుట్టించడం జరిగిందని దీనికి సుమారు 30 లక్షలను వసూలు చేసి బాబు పుట్టాక ఆ బాబు యొక్క డిఎన్ఏ ఆ దంపతుల డిఎన్ఏ కాదని తెలిసి అప్పుడు ఆ దంపతులతో మోసపోయామని గ్రహించేంతవరకు ఆసుపత్రి నిర్వాహకులు చెప్పక పోవడం,గతంలో కూడా ఇలాగే చేసినా తుతూ మంత్రం చర్యలు వల్ల ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని,వారి ఆసుపత్రులను సీజ్ చెయ్యడమే కాకుండా వారి డాక్టరేట్ ను కూడా రద్దు చేసి మరోసారి ప్రాక్టీస్ చెయ్యకుండా నిషేదించాలని డిమాండ్ చేసారు.ఈ ఒక్క ఆసుపత్రిలోనే కాకుండా అనేక ఆసుపత్రిలో జరుగుతున్నాయేమోనని అనుమానం ఉన్నదని కావున అన్ని ఆసుపత్రులపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘాను పెంచాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం,మండల కార్యదర్శులు కే. స్వామి,పి.శ్రీనివాస్, ఏఐటీయూసీ కార్యదర్శి వి.శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి,ఆశీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతులకు ఇంటి పట్టాలు ఇందిరమ్మ ఇల్లుల రుణం మంజూరు చేస్తాం

### :నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**ప్రజావినికిడి,(నిజామాబాద్):**
రోజు 25 జూలై 2025 నాడు తెలంగాణ సంచార జాతుల మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఆధ్వర్యంలో నిజామాబాద్ నందిపేట్ మండలంలోని కౌలిపూర్ లో నివసిస్తున్న పోచమ్మల పెద్దమ్మలవాండ్ల ప్రజలతో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ని కలిసి నేటికీ డేరెల కింద మా జాతి ప్రజలు నివసిస్తున్న ప్రతిరోజు పాములతో తేళ్లతో వాన నీరు గుడిసెలోకి వస్తున్నాయి చాలా నరక జీవితం జీవిస్తున్నాం అని కలెక్టర్ కు వివరించినాం కలెక్టర్ నిజామాబాద్ జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారిని పిలిచి వెంటనే ఈ ప్రజల హౌసింగ్ సమస్యను పరిష్కరించాలి అని ఆదేశించారు.
నిజామాబాద్ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అయినా పి పవన్ కుమార్ గారు మరియు బి నివర్తి హౌసింగ్ అధికారి మా ప్రజల సమస్యలను విని తప్పకుండా మీకు ఇందిరమ్మ ఇల్లులు సాంక్షన్ అయ్యే విధంగా నందిపేట్ ఎంపీడీవో ని ఆదేశిస్తామని మా ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా నాయకుడు ఆర్ మారెన్న డి.సాయవ్వ కోట నరసింహులు డి పెద్ద సాయిలు గంగ పోశెట్టి కోట గంగారం డిమారెమ్మ కోటదుర్గలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఈజీఎస్ నిధులను వెంటనే విడుదల చేయాలి..



**ప్రజావినికిడి, (ఆబిడ్స్):**
ఉపాధి హామీ ఈజీఎస్ నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా నెలరోజుల నుండి అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈజీఎస్ బిల్స్ ను రెండు మూడు రోజుల్లో గ్రామ పంచాయతీలకీ జమ చేసేలా చూడాలని రాష్ట్ర ఉపాధిహామీ జాయింట్ కమిషనర్ ఎం.శేషు కుమార్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్%ు%గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. సమర్పించిన వారిలో సహ కార్యదర్శి రాజేందర్,శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్ లు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద గత నెల రోజుల క్రితం 1200 కోట్లు విడుదల చేసింది.కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేయకపోవడం చాలా అన్యాయం.రాష్ట్ర మంత్రి వర్గం క్యాబినెట్ మీటింగ్ లో సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లింపు గురించి ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 21 నెలలు అవుతుంది. సర్పంచులు పదవీ కాలం అయిపోయి 19 నెలలు అవుతున్నాపెండింగ్ బిల్లులు చెల్లించకుండా వివక్ష చూపడం సరైంది కాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ముందు మా పెండింగ్ బిల్లులు చెల్లించి,సర్పంచ్ల ఆత్మహత్యలు నివారించే బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని గుర్తు చేశారు.తక్షణమే మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

## కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

### గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్,: గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పు కొచ్చారు. హైదరాబాద్‌లో ఇవా(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు-చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ... ఆపై అమ్మకాలు

### ఆర్డీవో,తహసిల్దార్, మున్సిపల్,సబ్ రిజిస్ట్రార్ లకు పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత ఇబ్రహీం..

### ప్రభుత్వ భూమికి పక్కన ఉన్న సర్వే నెంబర్లు 10,11లతో విక్రయాలు.

### 1వ వార్డు లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గుర్రై అమ్మకాలు జరుగుతున్నాయంటున్నా పిర్యాదు దారుడు.

### చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్.- కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్తాను అంటున్న ఇబ్రహీం..

**ప్రజావినికిడి,(షాద్‌నగర్):**మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ప్రభుత్వానికి చెందిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం ఫరూఖ్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ కు,ఆర్డీవో కార్యాలయం,తహసిల్దార్ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయంలలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ కు సైతం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ ఆక్రమణ వల్ల ప్రజా ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో ఉన్న రైస్ గోడౌన్,గుండు గేరి ప్రాంతాల పక్కన ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నం.10 %ు% 11 ల పక్కన ఉన్న ఉన్న భూమిని అవే సర్వే నెంబర్ల తో ఫరూఖ్‌నగర్‌కు



చెందిన మన్సూర్ అలీ ఖాన్ %హా/శీ% అయూబ్ అలీ ఖాన్ ఆక్రమించి దర్జాగా అమ్మేస్తున్నారని మహమ్మద్ ఇబ్రహీం తెలిపారు.ఈ భూమి మున్సిపాలిటీ యొక్క ప్రజా వినియోగం లేదా భవిష్యత్ అభివృద్ధి కోసం ఉద్దేశించినదని, దీనిని ఆక్రమించడం చట్టవిరుద్ధమని ఆయన తన లేఖలో సబ్-రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి ఆక్రమణలు మున్సిపల్ భూమి నిర్వహణకు తీవ్రమైన ముప్పును కలిగిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఆక్రమణను నిలిపివేయడానికి తక్షణమే జోక్యం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని మహమ్మద్ ఇబ్రహీం సబ్-రిజిస్ట్రార్‌ను అభ్యర్థించారు. అనధికారిక ఆక్రమణ నుంచి భూమిని రక్షించడం చాలా ముఖ్యమని, అవసరమైతే సరైన హద్దులు ఏర్పాటు చేసి కంచె వేయాలని కూడా ఆయన కోరారు. ప్రభుత్వ భూములను కాపాడాలని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి

# కార్పొరేట్ కబంధహస్తాలలో చిక్కుకున్న చదువు

### విప్లవ చిత్రాల దర్శక, నిర్మాత, నటుడు ఆర్ నారాయణ మూర్తి

### విద్యార్థి నాయకులతో కలిసి యూనివర్సిటీ సినిమా వాల్ పోస్టర్ల విడుదల






**హనుమకొండ/జులై28ప్రజావికిడి,**
కార్పొరేట్ కబంధ హస్తాల చదవు చిక్కుకున్నదని, చదువుకునే రోజుల నుండి చదువు కొనుక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయని విప్లవ చిత్రాల దర్శక, నిర్మాత, నటుడు ఆర్. నారాయణ మూర్తి అన్నారు. వర్సిటీ పేపర్ లీకేజ్, ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్నేహ చిత్ర పిక్చర్స్ లో తెరకెక్కిన సినిమా యూనివర్సిటీ పేపర్ లీకేజ్ సినిమా వాల్ పోస్టర్ లను హనుమకొండ లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి నారాయణ మూర్తి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ఎక్కడ చూసినా పేపర్ లీకేజ్ అనేది సర్వసాధారణంగా మారిందని, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల పేపర్ లీక్ అవ్వడం, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ విద్యార్థుల పరీక్ష పత్రాలు లీక్ అవ్వడం అంటే ఈ సమాజాన్ని నాశనం చేయడమే అని అన్నారు. కార్పొరేట్ కబంధహస్తాలలో ఈరోజు విద్య ఇరుక్కొని పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సేవా రంగంగా ఉండాల్సిన విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపార రంగంగా మార్చారని మండిపడ్డారు. తన సినిమాని ప్రజలు, కవులు, కళాకారులు, మేధావులు, నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో చూసి విజయవంతం చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్, పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు సాయి మాట్లాడుతూ కలామ తల్లి ముద్దుబిడ్డ నారాయణ మూర్తి సామాజిక అసమానతలపై, విద్య, వైద్యం, క్లాసిఫికేషన్, క్యాస్టిఫికేషన్ అంశాలపై తన జీవితాన్ని సినిమా రంగానికి అంకితం చేసి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సినిమా రూపంలో ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ వెండితెరపై దశాబ్దాలుగా మన జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్టు చూపిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం చదువుకునే రోజుల నుండి చదువు కొనుక్కునే పరిస్థితులను వివరిస్తూ వారు చిత్రాన్ని రూపొందించడం జరిగిందని, ఇది కేవలం సినిమా మాత్రమే కాదని, విద్యార్థుల జీవన పరిణామ క్రమంలో వర్సిటీలోఎదురయ్యే సమస్యలను కళ్ళ కట్టినట్లు ఈ సినిమాలో చూపించడం జరిగిందని తెలిపారు.ఆగష్టు 21న విడుదల అయ్యే యూనివర్సిటీ చిత్రాన్ని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, కవులు, కళాకారులు సినిమాను ఆదరించి వీక్షించి ప్రమోట్ చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు, సిపతి వినయ్,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, పిడిఎస్ యు యూనివర్సిటీ అధ్యక్షుడు విజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్, నాయకులు వినయ్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండలా సాగర్ జలాశయం



నల్గొండజులై28ప్రజావికిడి, ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ-ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ-ఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీ-ఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది. ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## షటిల్ ఆడుతూ కుప్పకూలిన యువకుడు



హైదరాబాద్,జులై28ప్రజావికిడి, షటిల్ ఆడుతుండగా నాగోల్ లో గుండెపోటుతో యువకుడు మృతి చెందాడు. ఖమ్మం జిల్లాలో తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ (25) హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తూ నాగోల్ నివసిస్తున్నాడు. నాగోల్ లోని ఇండోర్ స్టేడియంలో రాకేష్ షటిల్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. రాకేష్ ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయాడని వెల్లడించారు. గుండెపోటు-తోనే మృతి చెందినట్లు- వైద్యులు ప్రకటించారు.

## విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు



అమరావతి,జులై28ప్రజావికిడి, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. ఈపీసీ విధానంలో ఈ -టె-ండర్లను ఆహ్వానించింది. ఫేజ్-1లో 38.4 కి.మీ మేర రెండు కారిడార్లలో విజయవాడ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు.. కారిడార్-2లో బస్‌స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మెట్రో నిర్మాణం జరగనుంది. కారిడార్-1లో 4.7 కి.మీ మేర డబుల్ డెక్కర్ ÷-లఫైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. 32 చోట్ల మెట్రో స్టేషన్లు, ఒక చోట అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ రానుంది. ఇప్పటికే విశాఖ మెట్రో రైలు టెండర్లను పిలిచిన విషయం తెలిసిందే.

## ఇంటర్ కాలేజీలు ఖాళీ అంటూ కథనాలు

### వైకాపా వంటలపై మండిపడ్డ మంత్రి లోకేశ్

### అబద్ధాల రాతలపై చర్యలు తప్పవంటూ ఎక్స్‌లో హెచ్చరిక




అమరావతి,జులై28ప్రజావికిడి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ÷-థసైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై లోకేష్ హెచ్చరించారు.

# కలిసి నిర్మిద్దాం రండి

## సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు

- గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు
- సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం
- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ పోర్టులల్లో సహకరించండి
- సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన
- బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం





అమరావతిజులై28ప్రజావికిడి, గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంఅవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు.

# రాజకీయ నిరంకుశం ప్రమాదం

## అధికారంలో ఉన్నప్పుడే జాగ్రత్తలు అవసరం



న్యూఢిలీజులై28ప్రజావికిడి, అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయారు. ప్రజలు ఛీదరించుకుంటే ఎంతటి వారైనా మట్టి కరవాల్సిందే. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివృద్ధిని పక్కన పెట్టి బుజ్జగింపురాజకీయాలను చేస్తున్నారు. తెలంగాణలో ఇలాగే ఓటమికి ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ జగన్ ఇద్దరూ తమ ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అప్పులతో రాష్ట్రాలను కోలుకోకుండ చేశారు. అధికారంలో ఉన్నవారు అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉంటే జరిగే అనర్థాలకు జగన్, కెసిఆర్‌లు ప్రత్యక్ష ఉదాహరణలు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఇప్పుడు ప్రతిపక్షానికి కూడా పనికి రాకుంఆ పోతున్నారు.

# గిల్ ప్రత్యర్థికి స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తే బాగుండేది



● బెన్ స్టోక్స్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సునీల్ గావస్కర్

మాంచెస్టర్ టెస్టు చివరి రోజున ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి టెస్ట్ తర్వాత స్టోక్స్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వారికే తగిలాయని గుర్తు చేశారు. ముందస్తు 'డ్రా' ఎత్తులు వేసిన బెన్‌స్టోక్స్‌కు గిల్ కొన్ని ప్రశ్నలు సంధించి ఉంటే బాగుండేదని భారత్ సారథికి సూచించారు. అంతేకాకుండా టెస్టు క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ నిలిచిపోతుందని, టీమ్‌ఇండియా పోరాటం అద్భుతమని కొనియాడారు'నాకు ఇది చాలా సంతృప్తి ఇచ్చిన మ్యాచ్. భారత జట్టు ఆడిన తీరుపై నేను చాలా గర్వపడుతున్నా. కేవలం నాలుగు వికెట్లను మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చారు. మంచి పిచ్, ఫ్లాట్ పిచ్ ఏదైనా సరే తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు ప్లేయర్ల ఆట ఆకట్టుకుంది. అయితే నేను ఇక్కడ నేను ఇంగ్లాండ్ జట్టును చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నా. బర్మింగ్ హామ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌కు భారత జట్టు 600ం టార్గెట్‌ను ఇచ్చింది. ఆ సమయంలో టీమ్‌ఇండియా భయపడిందని అంటూ ఇంగ్లాండ్ నుంచి వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు లీడ్స్‌లో 370ం లక్ష్యాన్ని కొట్టిన జోష్‌లో ఎంతైనా కొడతామని ఇంగ్లాండ్ ప్రగల్భాలు పలికింది. కానీ రెండో టెస్టులో మాత్రం 336 పరుగుల తేడాతో ఓడింది. మరి ఆ ధైర్యం ఏమైంది' అని గావస్కర్ వ్యాఖ్యానించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ కూడా ప్రత్యర్థికి గట్టిగా బదులు ఇచ్చి ఉంటే బాగుండేదని సునీల్ గావస్కర్ అన్నారు. ఈ విషయంలో కాస్త కఠినంగా వ్యవహరించాలని, మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చుంటే బాగుండేదని సూచించారు. అప్పుడు స్టోక్స్‌కు కొన్ని ప్రశ్నలు సంధించమని గిల్‌కు చెప్పేవాడినని అన్నారు. 'నువ్వు ఎందుకు 311 పరుగుల వరకూ ఆధిక్యం తీసుకెళ్లావు 240 పరుగుల లీడ్‌తో సరిపెట్టుకోవచ్చుగా కనీసం బెన్ స్టోక్స్ సెంచరీ తర్వాతనైనా డిక్లేర్డ్ చేయొచ్చుగా అప్పుడు మీ బౌలర్లకు అదనంగా మరో గంట సమయం ఇవ్వొచ్చుగా' అనే ప్రశ్నలు అడిగించేవాడిని అన్ని తెలిపారు. అయితే, గిల్ అలా అడుగుతాడని అనుకోలేదని, అతడు మరీ సున్నితంగా ఉండే వ్యక్తి అని చెప్పారు. కానీ, తాను మాత్రం కచ్చితంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రశ్నించేవాడినేని తెలిపారు. ఇప్పుడైనా ఇవే ప్రశ్నలు అడుగుతానని గావస్కర్ వ్యాఖ్యానించారు.

# ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా దివ్య దేశ్‌ముఖ్

## ఫైనల్లో కోనేరు హంపి ఓటమి



ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించ డానికి, ఒక ఆటగాడు మూడు GM నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరెక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందు కుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన దివ్య దేశ్‌ముఖ్‌ను విశ్వనాధన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది ఉక్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు. భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

# మాంచెస్టర్ టెస్టులో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన టీమిండియా




భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగిన నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో రెండు రోజుల ముందు భారత జట్టు ఓటమి ఖాయమనిపించింది. సిరీస్ 3-1 అవుతుందని మ్యాచ్ చేజారిపోతున్నట్లు కనిపించింది. కానీ భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ బ్యాట్స్‌మెన్ కెవిల్ రాహుల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. అంతా అనుకున్నట్లుగానే చాలా కాలం కిందటి నాటింగ్ హోట్ టెస్టు స్ఫూర్తిని మళ్లీ ప్రదర్శించారు. దాంతో ఓడిపోయే మ్యాచ్‌ను టీమ్ ఇండియా డ్రాగా ముగించింది. నాలుగో టెస్టులో భారత్ ఓటమి గండం గట్టెక్కి సగర్వంగా నిలిచిందంటే ఆ నలుగురే కారణం. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ అర్థ సెంచరీలతో 358 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో కెవిల్ రాహుల్ కూడా 46 పరుగులు సాధించాడు. లోయర్ ఆర్డర్ కాస్త పోరాడటంతో భారత్ 300 స్కోర్ చేయగలిగింది.ఓపెనింగ్ బ్యాటర్లు బెన్ డకెట్ 94 పరుగులు, జాక్ క్రాలీ 84 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. ఆ తర్వాత జో రూట్ 150 పరుగులు, కెప్టెన్ బెన్ స్టోక్స్ 141 పరుగులతో శతకాలు చేయడంతో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ అవసరమా అనే స్థితికి చేరుకుంది. ఇంగ్లాండ్ మూడో రోజు, నాలుగోరోజు ఆటలో 669 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ లో ఏకంగా 311 పరుగుల ఆధిక్యాన్ని ఇంగ్లాండ్ సాధించింది.నాలుగో రోజు ఆటలో భారత్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్నారు. టీమిండియా ఒక్క పరుగు కూడా చేయకుండానే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఖాతా తెరవకుండానే క్రిస్ వోక్స్ బౌలింగ్ లో పెవిలియన్ చేరారు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ అవుట్ కావడంతో భారత్ 311 పరుగుల స్కోరు చేస్తుందా అనిపించింది. ఒకవేళ ఈ స్కోర్ చేసినా రెండో ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ చేయడానికి స్కోరు కూడా లేదు. జైస్వాల్, సాయి సుదర్శన్ అవుటయ్యాక కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెవిల్ రాహుల్ మరో వికెట్ పడకుండా అడ్డు గోడలా నిలబడ్డారు. మరోవైపు పరుగులు చేస్తూ ఇన్నింగ్స్ నిలబెట్టారు. నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఆధిక్యం కేవలం 137 పరుగులకు పరిమితం చేశారు. ఇంగ్లండ్ గెలవాలంటే చివరి రోజు 8 వికెట్లు తీయాలి. వాస్తవానికి అది పెద్ద విషయం కాదు. కానీ గిల్ సెంచరీ, రాహుల్ 90 స్కోరుతో భారత్ కొంచెం పటిష్టంగా కనిపించింది. అదే ఊపుతో వికెట్లు ఇవ్వకుండా మ్యాచ్ ను డ్రా చేసే దిశగా బ్యాటింగ్ చేశారు. .మ్యాచ్ ఐదవ రోజున కెవిల్ రాహుల్ 90 పరుగులకు అవుట్ అయ్యాడు. తర్వాత సెంచరీ హీరో గిల్ 103 పరుగుల వద్ద ఔటయ్యాడు. గాయంతో ఉన్న పంత్ బదులుగా వాషింగ్టన్ సుందర్ క్రీజులోకి వచ్చాడు. రవీంద్ర జడేజా, సుందర్ ఏమాత్రం తడబాటుకు లోనుకాకుండా తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ కొనసాగించారు. రవీంద్ర జడేజా 107 పరుగులు, సుందర్ 101 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఓడిపోయే మ్యాచ్ డ్రా చేశారు. మూడో టెస్టులో విజయానికి చేరువైన సమయంలో భారత్ ఆలౌటైంది. ఈసారి అలాంటి తప్పిదాలు చేయకుండా వికెట్లు కాపాడుకుంటూ పరుగులు సాధించారు. వీరి సెంచరీలు అడ్డుకునేందుకు చివర్లో బెన్ స్టోక్స్ షేక్ హ్యాండ్ ఇచ్చినా డ్రా చేసుకోవడానికి జడేజా, సుందర్ నిరాకరించారు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి టెస్టు మ్యాచ్ ను వీక్షించేలా చేశారు.

# పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే...

## టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టను డ్రా చేసుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ సంతోషం వ్యక్తం చేశాడు. భారత జట్టు అద్వితీయమైన పోరాటంతోనే ఇది సాధ్యమైందని కొనియాడాడు. గాయంతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అజేయ శతకాలతో చెలరేగి టీమిండియాను గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతం గంభీర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తమ ఆటగాళ్ల సెంచరీల ముందు డ్రా కోసం ప్రయత్నించిన బెన్ స్టోక్స్ తీరును తప్పుబట్టాడు. 'ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం గర్వంగా ఉంది. చాలా మంది మా జట్టును తక్కువ అంచనా వేసారు. కానీ మా ఆటగాళ్లు అద్భుతమైన పోరాటంతో ఓటమి నుంచి గట్టెక్కించారు. దేశం కోసం మా ఆటగాళ్లు పోరాడుతారు. శుభ్‌మన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం అవసరం లేదు. క్రికెట్ గురించి తెలియని వారికే అతనిపై సందేహాలు ఉంటాయి. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ ఏ మాత్రం భారం కాదు. రిషభ్ పంత్ కాలికి గాయమవ్వడంతో ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. విరిగిన కాలుతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే. అతని పోరాటం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది.'అని గంభీర్ తెలిపాడు.ఈ మ్యాచ్‌ను ముందుగానే డ్రా చేయాలని బెన్ స్టోక్స్ కోరడాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇది సరైన చర్య కాదని, ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా సెంచరీలకు చేరువగా ఉంటే స్టోక్స్ డ్రాకు అంగీకరించేవాడా అని ప్రశ్నించాడు. 'జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుత బ్యాటింగ్‌తో సెంచరీలకు చేరువైనప్పుడు డ్రాకు ఎలా అంగీకరిస్తాం. బెన్ స్టోక్స్ అలా ఎలా అడుగుతాడు ఇంగ్లండ్ ఆటగాళ్లే ఇలా సెంచరీకి చేరువగా ఉన్నప్పుడు అతను ఇలానే డ్రాకు ఒప్పుకునేవాడా జడేజా, సుందర్ సెంచరీలు చేసుకోవడానికి పూర్తి అర్హులు. మేం ఎవర్నీ సంతోషపెట్టడానికి ఆడటం లేదు. జట్టు గెలుపు కోసం మాత్రమే ఆడుతున్నాం.'అని గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా మాట్లా డకపోయినప్పటికీ.. జట్టులోని పేసర్లంతా ఫిట్‌గానే ఉన్నారని గంభీర్ స్పష్టం చేశాడు. ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేయడమే తమ లక్ష్యమని చెప్పాడు.




# సెహ్వాగ్‌ను అధిగమించి కేఎల్ రాహుల్ కొత్త రికార్డు

భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ నాల్గవ టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా సెంచరీలతో మెరిశారు. అయితే, కేఎల్ రాహుల్ మాత్రం నర్వస్ 90స్ కు బలయ్యాడు. దాదాపు 8 ఏళ్ల తర్వాత రాహుల్ టెస్ట్ క్రికెట్‌లో 90 పరుగుల వద్ద ఔటవడం ఇదే తొలిసారి. అయినప్పటికీ, ఈ ఇన్నింగ్స్‌లో అతను చాలా రికార్డులను తన పేరు మీద రాసుకున్నాడు.క్రికెట్‌లో 'నర్వస్ 90స్' అంటే, ఒక బ్యాట్స్‌మెన్ 90 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి, సెంచరీకి చేరువలో ఔటవడాన్ని సూచిస్తుంది. ఆదివారం ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్ట్ ఐదవ రోజున, రాహుల్ 90 పరుగుల వద్ద బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. దీనికి ముందు అతను 8 ఏళ్ల క్రితం 90 పరుగుల వద్ద ఔటయ్యాడు. 2017 మార్చిలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇది జరిగింది.ఆదివారం కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో తన మూడో సెంచరీని కోల్పోయాడు. అతను మొదటి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో, మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో అతను 511 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం తన కెరీర్‌లో ఇదే మొదటిసారి.కేఎల్ రాహుల్ సేనా దేశాలైన దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించాడు. రాహుల్ ఇప్పుడు ఈ దేశాలలో ఆడిన 48 ఇన్నింగ్స్‌లలో 1782 పరుగులు చేశాడు. ఈ సమయంలో రాహుల్ 6 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు సాధించాడు. సెహ్వాగ్ సేనా దేశాలలో 1574 పరుగులు చేశాడు.శుభ్‌మన్ గిల్‌తో కలిసి కేఎల్ రాహుల్ మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో వారు 417 బంతులు ఎదుర్కొన్నారు. ఇంగ్లాండ్‌లో ఒక భాగస్వామ్యంలో అత్యధిక బంతులు ఎదుర్కొన్న రికార్డు ఇది. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రవిడ్, సంజయ్ మంజ్రేకర్‌ల పేరు మీద ఉంది. వారు 2002లో లీడ్స్ టెస్ట్‌లో 405 బంతులు ఎదుర్కొని 170 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఇది కాకుండా శుభ్‌మన్ గిల్, రాహుల్ కలిసి మరో కొత్త రికార్డును సృష్టించారు. ఈ సిరీస్‌లో ఇద్దరూ 500 కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇది రెండోసారి. దీనికి ముందు 54 ఏళ్ల క్రితం సునీల్ గవాస్కర్(774 పరుగులు), దిలీప్ సర్దేశాయ్(642 పరుగులు) వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో ఈ ఘనత సాధించారు.



# మహిళా అభిమాని ఇచ్చిన

## రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగిచ్చిన సంజయ్ దత్!

బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ తన అభిమాని ఒకరు ఇచ్చిన రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగి ఇచ్చేశారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తనకు గతంలో ఒక అభిమాని ఇచ్చిన పదుల కోట్ల ఆస్తిని వారి కుటుంబానికి తిరిగి ఇచ్చానని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇది ఏడేళ్ల క్రితం జరిగింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న నిషా పటేల్ అనే అభిమాని అప్పట్లో తన ఎస్టేట్ మొత్తాన్ని సంజయ్ దత్ పేరు మీద రాశారు. ఆమె మరణించిన తర్వాత తన సంపద సంజయ్ దత్‌కు దక్కేలా వీలునామా రాశారు. సంజయ్ దత్‌కు అందేలా చూడాలని బ్యాంకులకు కూడా ఆమె సూచించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంపై సంజయ్ దత్ మాట్లాడుతూ, ఆ ఆస్తిని ఆమె కుటుంబ సభ్యులకే ఇచ్చేశానని ఇంటర్వ్యూలో చెప్పారు.



# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్



సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.




# వినాయక చవితికి 'పెద్ది' నుంచి ఫస్ట్ సాంగ్..?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. ఈ సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా ఉంటుందని తెలుస్తోంది. ఈ మూవీలో చెర్రీ 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. ఇక, ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ మాసీవ్ గెటప్ కూడా సరికొత్తగా ఉండటం సినిమాపై ఆసక్తిని పెంచింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న'పెద్ది' నుంచి త్వరలోనే ఫస్ట్ విడుదల కానుందని సమాచారం. వినాయక చవితి సందర్భంగా వచ్చే నెల 25న ఫస్ట్ సాంగ్ రిలీజ్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఫస్ట్ షాట్ పేరుతో విడుదలైన మూవీ గ్లింప్స్ 'పెద్ది'పై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లింది. ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారధ్యంలో రూపొందుతున్న పాటలు పూనకాలు తెప్పించడం ఖాయమని అభిమానులు ధీమాగా ఉన్నారు. కాగా, ఈ మూవీలో చరణ్ సరసన హీరోయిన్‌గా బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ నటిస్తుండగా.. వచ్చే ఏడాది రామ్‌చరణ్ బర్త్‌డే సందర్భంగా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఈ అందం వయసు లెక్కించడం అసాధ్యం



టబు

ఒకప్పుడు హీరోయిన్స్ మూడు పదుల వయసు దాటిన తర్వాత పెద్దగా కనిపించే వారు కాదు, నాలుగు పదుల వయసులో ఆంటీ పాత్రలు, అయిదు పదుల వయసులో అమ్మమ్మ పాత్రలు పోషించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కానీ ఈతరం హీరోయిన్స్ అలా కాదు. ప్రస్తుతం ఉన్న సీనియర్ స్టార్స్ హీరోయిన్స్ లో చాలా మంది అయిదు పదుల వయసులో ఉన్నప్పటికీ ఇండస్ట్రీలో బిజీగా హీరోయిన్ వేశాలు వేస్తున్నారు. హీరోయిన్ కాకున్నా కనీసం క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా మంచి ఆఫర్లు దక్కించుకుంటున్నారు. సోషల్ మీడియాలో చాలా మంది సీనియర్ హీరోయిన్స్ అందం గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. అందులో ప్రధానంగా టబు పేరు ఉంటుంది అనడంలో సందేహం లేదు. సీనియర్ హీరోయిన్ టబు అయిదు పదుల వయసులో పడి మూడు ఏళ్లు అవుతుంది. అయినా కూడా టబు ఫోటో షూట్స్ లో మూడు పదుల వయసు హీరోయిన్ మాదిరిగానే ఉంటుంది. ఈమె అందం ఏమాత్రం తగ్గడం లేదు అంటూ ప్రతి ఫోటోకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. టబు గురించి పెద్దగా తెలియని వారు, ఆమె పాత సినిమాలు చూడని వారిని ఆమె ఫోటోలు చూపించి వయసు ఎంత అంటే ఠక్కున చెప్పడం కష్టమే. ఎక్కువ శాతం మంది ముప్పై నుంచి నలభై మధ్య వయసు ఉంటుందేమో అని అంటారు. ఎక్కువ శాతం మంది మూడు పదుల వయసు లోపు ఉండే అవకాశం ఉందని అంటారు. అంతే కానీ ఈమె అయిదు పదుల వయసు అని ఏ ఒక్కరూ ఖచ్చితంగా అనరు అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి టబు సోషల్ మీడియాలో షేర్ చేసిన చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. టబు ఎంత అందంగా ఉంటుందో ఈ ఫోటోలు మరోసారి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తాయి అనడంలో సందేహం లేదు.

# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు






దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారు.. రకుల్ ప్రీత్ సింగ్

సోషల్ మీడియాలో నెగెటివ్ కామెంట్లు చేసే వారిపై నటి రకుల్ ప్రీత్ సింగ్ తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారని, ఇతరులను బాధపెట్టడం తప్ప వారికి పనేమీ లేదని విమర్శించారు. 'పనీపాట లేకపోవడం, ఫ్రీ డేటా కారణంగా కొంతమంది సోషల్ మీడియాలో నెగెటివిటీని వ్యాపింపజేస్తున్నారు. ఇతరులపై కామెంట్లు పెడుతూ సంతోషిస్తున్నారు. సెలెబ్రెటీల వ్యక్తిగత జీవితాలపై దుష్ప్రచారం చేయడం, వారిని వ్యక్తిగతంగా బాధపెట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. వారికి ఇంతకంటే వేరే పనేమీ లేకుండా పోయింది. మన దేశంలో పనికిమాలిన వాళ్ళు ఎక్కువయ్యారు' అంటూ రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా పోస్ట్ పెట్టారు.

ప్రస్తుతం ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారగా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొంతమంది రకుల్ కు మద్దతుగా కామెంట్లు పెడుతుండగా మరికొందరు మాత్రం విమర్శిస్తున్నారు. కాగా, టాలీవుడ్ లో ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించిన రకుల్ ప్రీత్ సింగ్ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది. ఇటీవల రకుల్ నటించిన 'మేరే హస్బెండ్ కి బివి' చిత్రం విడుదలైంది. ఈ సందర్భంగా రకుల్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటోంది. తనను ట్రోల్ చేస్తున్న వారికి కౌంటర్లు ఇస్తూ బిజీబిజీగా గడుపుతోంది.



# వివిఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర వివిఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- వివిఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా వివిఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షఓ రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613